మిసెస్ సౌత్ ఇండియాగా వర్షారెడ్డి

తెలంగాణకు చెందిన వర్షారెడ్డి కేరళలోని కోయంబత్తూర్‌లో నిర్వహించిన మిసెస్ సౌత్ ఇండియా -2024 విజేతగా నిలిచింది. శుక్రవారం మాదాపూర్‌లో విలేకరుల సమావేశంలో పెగాసెస్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ జెబితా అజిత్ వర్షారెడ్డికి కిరీటాన్ని అందజేశారు. 2012లో ఏపీ నుంచి మిస్‌సౌత్ ఇండియా పోటీలో ప్రాతినిధ్యం వహించినట్లు తెలిపింది. పోటీల్లో దక్షిణ రాష్ట్రాల నుంచి 12 మంది పోటీదారులు ఎంపికైనట్లు తెలిపారు. పెగాసెస్ చైర్మన్ డాక్టర్ అజిత్ పాల్గొన్నారు.

- కొండాపూర్

సెల్‌ఫోన్లు స్వాధీనం.. బాధితులకు అందజేత

మేడ్చల్‌జోన్ పరిధిలో సెల్‌ఫోన్లు చోరీకి గురైన కేసులో క్రైం విభాగం పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 130 సెల్‌ఫోన్లు రికవరీ చేశారు. శుక్రవారం పేట్ బషీరాబాద్‌లో డీసీపీ ఎన్.కోటిరెడ్డి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి బాధితులకు సెల్‌ఫోన్లను అందజేశారు. మేడ్చల్ జోన్ క్రైం బృందం సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటింటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్‌ను ఉపయోగించి 30 రోజుల్లో 130 సెల్‌ఫోన్లు రికవరీ చేయడంపై క్రైం మేడ్చల్ డీఐలు నర్సింహరాజు, జి.రాజేంద్రగౌడ్, కె.వెంకట్‌రెడ్డి, సతీశ్ కుమార్, క్రైమ్ టీం చేసిన కృషిని అభినందించారు. సమావేశంలో మేడ్చల్ జోన్ డీసీపీ పరిధి సీఐలు, ఎస్సైలు, క్రైం విభాగం బృందం పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్

అమ్మవారి విగ్రహాల పునఃప్రతిష్ఠాపన



శ్రీ నల్ల పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ ఆలయం, విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

కనకదుర్గ అమ్మవారి సేవలో భక్తులు

దుండిగల్, ఆగస్టు 23 : ఆలయ కమిటీ సభ్యుల సంకల్పానికి అమ్మవారి అనుగ్రహం తోడైతేనే ఆలయాల నిర్మాణం సాధ్యమవుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం గాజులరామారం (సర్కిల్) డివిజన్‌లోని నల్ల పోచమ్మ, రేణుకా ఎల్లమ్మ ఆలయం, విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేశారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం అంటేనే శ్రమ, త్యాగంతో కూడుకున్నవని, ఇంత పెద్ద ఆలయ నిర్మాణం చేపట్టాలంటే ఆలయ కమిటీ సభ్యుల సంకల్పానికి అమ్మవారి అనుగ్రహం తోడైనప్పుడే సాధ్యమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు అమ్మవారి ఫొటో అందజేసి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్‌రాజు, ఇబ్రహింఖాన్, ముసాఖాన్, గోవర్ధన్ రెడ్డి, ఇబ్రహింబేగ్, వాహీద్, బోయిన మహేశ్, ప్రసాద్, శ్రీశైలం, జునైద్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం,విజయ్ కుమార్, జ్ఞానేశ్వర్, కిరణ్, రవి, జగన్ పాల్గొన్నారు.

కనకదుర్గా దేవికి పూజలు

బాలానగర్ : ఫతే నగర్ జవహర్ నగర్ లోని కనకదుర్గా దేవి, శీతలా దేవి, కాళికా దేవి ఆలయంలో పూజారి కాశీనాథ్ శర్మ, ఆలయ ధర్మకర్తల మండలి కమిటీ నేతృత్వంలో పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, పసుపుబొట్టు పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

పర్వత శిఖరాలు అధిరోహించిన యువకుడికి సన్మానం



తులసిరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్, ఆగస్టు 23 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బౌరంపేట్‌కు చెందిన యువకుడు పల్పునూరి తులసిరెడ్డి 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐరోపాలోని 5642 మీటర్ల మౌంట్ ఎల్బర్స్ శిఖరాన్ని అధిరోహించి జాతీయ జెండాను ఎగురవేసిన విషయం విధితమే. తులసిరెడ్డి మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును శుక్రవారం కలిశారు. ఎమ్మెల్సీ తులసిరెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. తులసిరెడ్డి 2016లో గ్రాడ్యుయేషన్ అనంతరం మొదటి సారిగా 2022లో లడఖ్‌లో 3610 మీటర్ల స్టాక్ కాంగ్రీ పర్వతాన్ని అధిరోహించారు. 2023 లో కాశ్మీర్‌లోని 4190 మీటర్ల గగ్రేట్ లేక్స్‌ను,ఆఫ్రికా ఖండంలో 5859 మీటర్ల కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్ట్ గ్యాలరీలో ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన

చిత్రకారిణి ఆశరాధిక మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో 'స్వాన్ : మిస్టికల్ వింగ్స్ అండ్ ఎటర్నల్ టింకిల్స్' పేరిట ఏర్పాటు చేసిన సోలో పెయింటింగ్ ఎగ్జిబిషన్ శుక్రవారం ప్రారంభమయింది. కార్యక్రమానికి ప్రముఖ కళాకారిణి ప్రొఫెసర్ కవిత డివొస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ డాక్టర్ కే లక్ష్మీతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను తిలకిస్తూ చిత్రకారిణి రాధికను అడిగి వాటి వివరాలను తెలుసుకున్నారు. ప్రదర్శన ఆగస్టు 26 వరకు కొనసాగుతుందని నిర్వహకులు తెలిపారు.

- కొండాపూర్

ఆటోను దొంగలించిన నిందితుడి అరెస్టు

దుండిగల్ : పార్కింగ్ చేసిన ఆటోను దొంగలించిన కేసులో పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బాచుపల్లి సీఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని మల్లంపేట్ రోడ్‌లో నివాసముంటున్న నర్సింహులు గౌడ్ ఆటో డ్రైవర్. నర్సింహులు గౌడ్ రాత్రిపూట మల్లంపేట్ రోడ్డులోని బెంగళూరు అయ్యాంగార్ బేకరీ వద్ద తన ఆటోను పార్కింగ్ చేస్తుంటాడు. 21న, బుధవారం రాత్రి రోజుమాదిరిగానే ఆటోను బేకరీ వద్ద పార్కింగ్ చేసి ఇంట్లోపడుకున్నాడు. గురువారం ఉదయం చూడగా ఆటో కనిపించలేదు. ఆందోళనకు గురైన ఆయన బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించగా నాగర్‌కర్నూల్‌కు చెందిన బాబు ఆటోను దొంగిలించినట్లు గుర్తించారు. నిందితుడు ఆటోతో పాటు గచ్చిబౌలీ ఏరియాలో తిరుగుతుండగా పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. పోలీసుల విచారణలో బాబు గతంలో 18 దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు, జైలు జీవితం అనుభవించినట్లు తేలింది. మియాపూర్, అల్వాల్, పేట్‌బషీరాబాద్, నాగర్ కర్నూల్, మేడ్చల్ పీఎస్ పరిధిలో ఇతనిపై కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో నిందితుడు బాబును రిమాండ్‌కు తరలించారు.

తప్పుడు వార్తలు రాసిన విలేకర్లపై ఫిర్యాదు

బాలానగర్ : బాలానగర్ తాసిల్దార్, ఆర్ఐలు డబ్బులు తీసుకొని బోర్ బండిని వదిలి వేశారని వచ్చిన కథనాలకు స్పందించిన తాసిల్దార్, ఆర్ఐలు ఆయా రిపోర్టర్లపై బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం (ఈనాడు, నమస్తే తెలంగాణ, ఆంధ్రజ్యోతి, సాక్షి పత్రికలు కాదు) పలువురు విలేకరులు డబ్బులు తీసుకొని బోర్‌ను వదిలి వేశారని తప్పుడు వార్తలు రాశారని వారిపై పరువు నష్టం దావా వేస్తున్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. హస్మత్‌పేట ఎఫ్‌టీఎల్ స్థలంలో వెలిసిన ఇండ్ల యజమానులకు నోటీసులు జారీ చేసి సాయంత్రం తాసిల్దార్ ఆదేశాల మేరకు సిబ్బందిని పింపించి బాలానగర్‌లో బోర్ పనులను నిలిపి వేసినట్లు ఆర్ఐ తెలిపారు. సిబ్బంది కార్యాలయానికి వచ్చిన తర్వాత తిరిగి బోర్‌ను వేస్తున్నారని ఫిర్యాదు రావడంతో స్వయంగా వెళ్లి బోర్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు. నిజానిజాలు తెలుసుకోకుండా డబ్బులు తీసుకున్నారని తప్పుడు వార్తలు రాయడంపై బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆర్ఐ తెలిపారు. అదే విధంగా తమ పరువునకు భంగం కలిగించిన విలేకరులపై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

యూ ట్యూబర్ అరెస్టు

మూసాపేట, ఆగస్టు 23: ఇన్‌స్టాలో వ్యూస్‌ల కోసం రోడ్లపై నోట్లను వెదజల్లిన యువకుడిని కూకట్‌పల్లి పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాస రావు, సీఐ కె.ముత్తు వివరాలు వెల్లడించారు. మోతీనగర్‌కు చెందిన కొరపాటి వంశీ పవర్ యూట్యూబర్, ఇన్‌స్టాలో పలు వీడియోలు చేస్తుంటాడు. రెండు నెలల క్రితం వ్యూస్ కోసం కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, సనత్ నగర్‌లలో బైక్‌పై స్టంట్స్ చేస్తూ రోడ్లపై నోట్లను గాల్లోకి విసిరేశాడు. వాటిని ఏరుకోవడానికి జనం గూమిగూడటం, ట్రాఫిక్ జామ్ అయినటువంటి వీడియోలు సోషల్ మీడియాలో దర్శనం మిచ్చాయి.

అవి వైరల్ కావడంతో నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వంశీపై సనత్‌నగ, కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్లలలో కేసులు నమోదయ్యాయి. సోషల్ మీడియా వీడియోల కోసం, రీల్స్ కోసం సమాజానికి ఇబ్బంది కలిగేలా దుశ్చర్యలకు పాల్పడితే కఠినమైన కేసులు పెడుతామని ఏసీపీ హెచ్చరించారు.

డిగ్రీ అప్రెంటిస్‌షిప్‌తో ఐటీలో రంగంలో ఉపాధి

కొండాపూర్, ఆగస్టు 23 : డిగ్రీ అప్రెంటిస్‌షిప్‌తో ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌షిప్ సీఈఓ ఏఆర్ రమేశ్ అన్నారు. శుక్రవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన డిగ్రీ అప్రెంటిస్ షిప్‌లో ఆర్ఓఐ లీడర్‌షిప్ డిస్కషన్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు.

దేశంలోని 22 యూనివర్సిటీల భాగస్వామ్యం ద్వారా ఈ ప్రోగ్రాం కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీమ్‌లీజ్ డిగ్రీ అప్రెంటిస్‌షిప్ బిజినెస్ హెడ్, వైస్ ప్రెసిడెంట్ ధృతి ప్రసన్న మహంత పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించండి

హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయిన గర్ కాలనీలో డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద మౌలిక వసతులను కల్పించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే గాంధీని కోరారు. శుక్రవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రహరీ, వీధి దీపాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ , తాగునీరు, బోరు సౌకర్యం కల్పించాలన్నారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలు, అవసరాలను గుర్తిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాలింగ్ గౌతం గౌడ్, కాలనీ ప్రతినిధులు సుదేశ్ కుమార్, రమేశ్, చంద్రయ్య, సక్రూ, నర్సింహారెడ్డి, శ్యామ్, నర్సింహులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

- మియాపూర్

పేదల సంక్షేమానికి కృషి

పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్‌కు చెందిన రజితకు వైద్యచికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా రూ. 2.30 లక్షల సాయం నిధుల మంజూరు పత్రంను ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుక్రవారం తన నివాసంలో అందజేశారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, కాశీనాథ్ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

- మియాపూర్

చేనేత హస్తకళ ప్రదర్శనకు విశేష స్పందన

మోతీ నగర్ కమ్యూనిహాల్‌లో కొనసాగుతన్న కళా సిల్స్ వస్త్ర ప్రదర్శనకు విశేష స్పందన లభిస్తున్నదని సంస్థ ప్రతినిధి వికాస్‌జైన్ తెలిపారు. వికాస్‌జైన్ మాట్లాడుతూ.. మహిళలు, యువత కొనుగోల్లు చేయడానికి వస్తున్నారన్నారు. ఎగ్జిబిషన్ ఉదయం 10 : 30 నుంచి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. నాణ్యమైన వస్తువులు తక్కువ ధరలో అందుబాటులో ఉన్నాయని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

- అల్లాపూర్

ఫ్రెండ్లీ పోలీస్.. వాలీబాల్ టోర్నమెంట్

కొండాపూర్, ఆగస్టు 23 : ఫ్రెండ్లీ పోలీస్.. వాలీబాల్ టోర్నమెంట్ పేరిట మాదాపూర్ జోన్ పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నారు. చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం వేదికగా 29వ తేదీ నుంచి 31 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. ఆసక్తిగల జట్లు టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు 9966061666 / 9701859999లో సంప్రదించాల్సిందిగా కోరారు. జాతీయ వాలీబాల్ పోటీల్లో ఆడిన వారు, పోలీసు శాఖకు చెందిన ఆటగాళ్ళకు అనుమతి లేదు. విజేతకు రూ.15వేల నగదు, రెండవ, మూడవ బహుమతులు వరుసగా రూ. 10వేలు, రూ. 5వేలను అందజేయనట్లు మాదాపూర్ జోన్ పోలీసు అధికారులు ప్రకటనలో తెలిపారు.

ఓటర్ లిస్టు సవరణపై సమీక్ష

ఓటర్ లిస్టు సవరణపై బూత్ లెవల్ అధికారులతో శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వాహణ అధికారులు సమీక్ష జరిపారు. ఎస్ఎస్ఆర్ 2025లో భాగంగా బూత్‌లెవల్ ఆఫీసర్స్ ఇంటింటికీ వెళ్లి ఓటర్ లిస్టు సవరణ చేయడం జరుగుతుందన్నారు. డెత్, ఇంటి మార్పులు, కొత్త ఓటర్లను గుర్తించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఆర్ఓ వి.నర్సింహ, ఎండీ రహమాన్ పాల్గొన్నారు.

- కుత్బుల్లాపూర్

ముంపునకు శాశ్వత పరిష్కారం

రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులతో ముంపునకు శాశ్వత పరిష్కారం లభించనుందని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జింకలవాడలో స్థానికులతో కలిసి ఆయన పర్యటించారు. గతంలో జింకలవాడ నాలా కారణంగా ముంపు సమస్యలు తలెత్తేవని, ప్రస్తుతం రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడంతో సమస్యకు పరిష్కరం లభించినట్లు అయిందన్నారు. కార్యక్రమంలో రాజ్ కుమార్, సుదర్శన్‌రెడ్డి, యాదగిరి, బాలనర్సింహ, సంతోష్, రమేశ్, సురేశ్, శామ్యూల్ పాల్గొన్నారు.

- బాలానగర్

ఫిట్‌గా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి

హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ ఎక్స్ పో ఇండియా 2024 కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్

మాదాపూర్, ఆగస్టు 23: ఫిట్‌గా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సినీ నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ ఎక్స్ పో ఇండియా 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవసరాల విచ్చేసి డెకాథ్లాన్ విశ్వరాజ్ మోహన్, ఎన్ఎండీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయపాల్‌రెడ్డి, హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ రాజేశ్ వెత్సా, బడ్డీ బష్ల్ ఆదిత్యారెడ్డి, హైటెక్స్ బిజినెస్ హెడ్ టి.జి. శ్రీకాంత్‌లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా అవసరాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. స్పోర్ట్స్ ఎక్స్ పోను సందర్శించడంతో నేను ఫిట్‌నెస్‌గా ఉండేందుకు ప్రేరణ పొందినట్లు తెలిపారు. కొవిడ్ తర్వాత మానేసిన వ్యాయామాన్ని తిరిగి ప్రారంభిస్తానన్నారు. శనివారం 7 గంటల సమయంలో 13 ఎడిషన్‌కు చెందిన 5 కే రన్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ రన్నర్స్ సొసైటీ భారతదేశంలోని మొట్టమొదటి సంస్థాగత రన్నింగ్ గ్రూప్ 24వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో న్యూట్రీషన్, వెల్‌నెస్ పరిశ్రమలలో విభిన్న విభాగాల నుంచి ప్రముఖ బ్రాండ్‌లను ప్రదర్శించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 23 : వసంత నగర్ సెక్షన్ పరిధిలో మరమ్మతుల కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ సత్యవాణి తెలిపారు. నేడు ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు ఎన్ఏఆర్ఎస్ఏ కాలనీ, సీబీసీఐడీ కాలనీ, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్ - 2, భగత్‌సింగ్ నగర్ కాలనీ ఫేజ్ - 2, డైమాండ్ హిల్స్, డ్రీమ్‌వ్యూ కాలనీ పరిసర ప్రాంతాల్లో ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మెడోల్యాండ్, భగత్‌సింగ్ నగర్ కాలనీ ఫేజ్ - 2 ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి 4:30 గంటల వరకు వసంత నగర్ కాలనీ, ఎస్ఎస్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, గోపాల్ నగర్ కాలనీలో మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు గోకుల్ ప్లాట్స్, ప్రజయ్ మెగాపోల్స్ పరిసర ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 నుంచి 2 : 30 గంటల వరకు ప్రజయ్ మెగాపోల్స్ అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో సరఫరా ఉండదు.

బాలాజీ నగర్ సెక్షన్‌లో..

బాలాజీ నగర్ సెక్షన్ పరిధిలో ఉదయం 10 నుంచి 10:30 గంటల వరకు అంజనేయనగర్, మూసాపేట ప్రాంతాల్లో, ఉదయం 10 : 30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కేపీహెచ్‌బీ కాలనీ 4వ ఫేజ్ ప్రాంతాల్లో .. మధ్యాహ్నం 1 : 30 నుంచి సాయంత్రం 3 గంటల వరకు మూసాపేట కుమ్మరిబస్తీ, హనుమాన్ చౌక్, గూడ్స్‌షెడ్ రోడ్డు, జీపీ నగర్, ఎస్‌సీ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని ఏఈ శంకర్ నాయక్ తెలిపారు.

మాదాపూర్ : ఫీడర్ మరమ్మతుల కారణంగా హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు హఫీజ్‌పేట్ ఏఈ ఇంద్రాసేనారెడ్డి తెలిపారు. 11 కేవీ ఫీడర్ పరిధిలోని మాతృశ్రీ నగర్ పార్ట్ ఏరియా, ఎస్‌బీఐ ఏరియా ప్రాంతాల్లో ఉదయం 10 : 30 నుంచి 11 గంటల వరకు నిలిపివేయగా, 11 కేవీ కల్యాణ్ గార్డెన్ ఫీడర్ పరిధిలోని మియాపూర్ ప్రధాన రహదారి, బొమ్మరిల్లు రెస్టారెంట్ ఏరియా, రాజారాం కాలనీ, మాధవ నగర్, అంబేద్కర్ నగర్, నంది నగర్, ఉదయం 11 : 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కేవీ విశ్వంభర ఫీడర్ పరిధిలోని విశ్వంభర కాలనీ, శిల్పా ఎవెన్యూ ప్రాంతాల్లో మధ్యాహ్నం 1 : 30 నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ తెలిపారు.

మియాపూర్ : 11 కేవీ పోలీస్‌స్టేషన్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం జలవాయు విహార్, సమతానగర్, విజేత సూపర్ మార్కెట్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 11 నుంచి 11:30 గంటల వరకు, 11 కేవీ శ్రీనివాసం ఫీడర్ పరిధిలో జయనగర్ రోడ్ 1, 2, 3, 4 లలో మధ్యాహ్నం 12 నుంచి 12 : 30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నామని భాగ్యనగర్ ఏఈ తెలిపారు.

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ పద్మానగర్ నుంచి సుభాష్‌నగర్ ఫీడర్ వరకు మరమ్మతుల కారణంగా ఉదయం 11 : 30 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ బి.రవీందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పద్మానగర్ ఫేజ్ -2, పద్మానగర్ రింగ్‌రోడ్, బాపు నగర్, శ్రీరాంనగర్ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

జగద్గిరిగుట్ట : చింతల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రాధాకిషన్‌రెడ్డి తెలిపారు. భగత్‌సింగ్‌నగర్, చంద్రానగర్, దుర్గానగర్, స్ఫూర్తి నగర్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని, కేబుల్ పనులు చేపట్టినట్టు తెలిపారు.

శేరిలింగంపల్లి : దూబేకాలనీ 11కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి 11 : 30 గంటల వరకు పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ నగర్ కాలనీ, నెహ్రూ నగర్, గోపి నగర్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నామని నలగండ్ల ఏఈ వెంకట్రామరెడ్డి తెలిపారు. జవహర్ నవోదయ ఫీడర్ పనుల మరమ్మతుల కారణంగా మద్యాహ్నం 1 : 30 నుంచి 3 గంటల వరకు నలగండ్ల హుడాకాలనీ, అపర్ణ అపార్టుమెంట్స్ ఎదురుగా, కంచె గచ్చిబౌలి ప్రాంతాల్లో సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

బాలానగర్ : 33/11 కేవీ మరమ్మతు పనుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం 10 నుంచి 11 : 30 గంటల వరకు 33 /11కేవీ పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధి పార్క్‌వ్యూ ఎన్‌క్లేవ్, గ్రీన్ వ్యూ ఎన్‌క్లేవ్, ఫరీద్‌నగర్, అబ్రార్‌నగర్, మనోవికాస్‌నగర్, రిలయన్స్ విల్లా మార్ట్, రాయల ఎన్‌క్లేవ్ ప్రాంతాల్లో 11: 30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఫీడర్ సెంట్రల్ ఎక్సైజ్ పరిధిలోని రాంగోపాల్ ఎన్‌క్లేవ్, మారుతినగర్, సాయిబాబాటెంపుల్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, వైష్ణవి రెసిడెన్సీ, ఎన్ఆర్ఎస్ఐ సాయి నిలయం, సాయి కృష్ణ రెసిడెన్సీ ప్రాంతాల్లో, మధ్యాహ్నం 3: 30 నుంచి 5: 30 గంటల వరకు సీతారాంపురం ఫీడర్ పరిధిలోని సీతారాంపుర గణేశ్ కాలనీ, మర్రి రాంరెడ్డి కాలనీ, ఓల్డ్ కల్యాణినగర్ థియేటర్, బృందావన్‌కాలనీ. సిండికేట్‌బ్యాంక్ కాలనీ, ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతాలు, ఉదయం 10 : 30 నుంచి 11 గంటల వరకు శ్రీసాయికాలనీ ఫీడర్ పరిధిలోని భారతినగర్, ఉదయం 10.30 నుంచి 12 గంటల వరకు సాహ్రూట్ ఫీడర్ పరిధిలోని ప్రాంతాల్లో, మధ్యాహ్నం 12:30 నుంచి 1 గంట వరకు చంద్రహాస్పిటల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

సీసీ రోడ్డు పనులు పరిశీలన

మియాపూర్ , ఆగస్టు 23 : ఆల్విన్ కాలనీ డివిజన్ శాతవాహన నగర్ రాంకీ పెరల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ శుక్రవారం పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ధరణీ నగర్‌కు చెందిన అవంతి స్నేహలత వివాహానికి కార్పొరేటర్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నానని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి(కేఎస్ఆర్) అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల ప్రజలు, కార్యకర్తలు శుక్రవారం కేఎస్ఆర్‌ను ఆయన నివాసంలో కలిశారు. బస్తీలు, కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరగా శ్రీనివాస్